1

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

బుధవారం | అక్టోబర్ 11, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ వైపే ప్రజలంతా : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

ప్రజలంతా బీఆర్ఎస్‌కు వస్తున్నరని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు బంధు సమితి మండల సభ్యులు శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో చిన్నమందడి గ్రామానికి చెందిన 11మంది కాంగ్రెస్ నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముచ్చటగా మూడవ సారి అధికారం లోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. పార్టీ లో చేరిన వారందరు కలిసి కట్టుగా పని చేయాలని మంత్రి సూచించారు. ప్రతి పథకం ప్రజల కండ్ల ముందు కనిపిస్తుందని, ఒక సారి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకుల పైన ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కసిరెడ్డి నారాయణరెడ్డి రాకతో

కాంగ్రెస్ శ్రేణులలో కొత్త జోష్..

- కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకోవడంతో నియోజవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టి శ్రేణులలో కొత్త జోష్ కనిపిస్తుంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం పట్ల అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారు. కల్వకుర్తి ప్రాంతానికి ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తి ప్రాంతానికి సాగునీరు రావడంలో కసిరెడ్డి నారాయణరెడ్డి కీలకపాత్ర పోషించిన విషయం నియోజకవర్గానికి చెందిన రైతులందరికీ తెలిసిన విషయమే మిడ్జిల్ మండలం రాణి పేట సమీపంలో ఆక్వాడెట్ నిర్మాణం విషయంలో కసిరెడ్డి నారాయణరెడ్డి సొంతంగా డబ్బులు ఖర్చు చేసి పూర్తి చేయడం వల్ల ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు వచ్చాయని వివిధ గ్రామాల రైతులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే ఆయనకు అండగా నిలుస్తామని వివిధ గ్రామాల రైతులు తెలిపారు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైతే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

-కసిరెడ్డి వెంట నడిచేందుకు అధికార పార్టీ సర్పంచులు సిద్ధం.

సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరోసారి పార్టీ టికెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్న నేపథ్యంలో ఆయన వెంట నడిచేందుకు అధికార పార్టీకి చెందిన పలువురు ఎంపీటీసీలు సర్పంచులు సిద్ధమవుతున్నారు. వెల్దండ మండలంలో 9 మంది సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు, తలకొండపల్లి మండలంలో 12 మంది సర్పంచులు పలువురు ఎంపీటీసీలు నారాయణరెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం. వారితోపాటు ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్, కడ్తాల్ ఎంపీపీ సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళనున్నారనే ప్రచారం సాగుతుంది. వారితోపాటు అధికార పార్టీకి చెందిన మరికొంతమంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారం సాగుతుంది. నారాయణ రెడ్డి అధికార పార్టీకి రాజీనామా చేసిన తర్వాత టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. రెండు మూడు రోజుల్లో ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల పట్ల ఆకర్షితులై అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నారాయణరెడ్డి ప్రకటించారు.

ఎప్పటికైనా న్యాయం ధర్మం గెలుస్తుంది

హైకోర్టు తీర్పు పై మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదని దాఖలైన పిటిషన్ ను హైకోర్టు మంగళవారం కొట్టేసింది. ఈ నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సందడి నెలకొంది. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మంత్రి ఇంటికి చేరుకుని బాణసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేసుకున్నారు. మంత్రికి అభినందనలు తెలియచేసేందుకు వచ్చిన వారితో ఆయన నివాసం వద్ద పెద్ద ఎత్తున సందడి నెలకొంది. తన నివాసం వద్ద ఆయన మీడియాతో ఈ అంశంపై మాట్లాడారు. జిల్లాను పరిపాలించిన ప్రధాన పార్టీలకు చెందిన ఇద్దరు నాయకులు వారి అస్తిత్వం కనుమరుగవుతుందని కుట్ర చేసి బీసీల ద్వారానే బీసీ మంత్రి నైనా నాపై కేసు వేయించారని ఆరోపించారు.ఎన్నికల్లో ప్రజల హృదయాలను గెలిచి ఓట్లు సాధించి విజయం కైవసం చేసుకోవాలి. కానీ ఇలా అక్రమంగా కోర్టు కేసుల ద్వారా తప్పుడు మార్గంలో గెలుపు కోసం ప్రయత్నించడం సరైన చర్య కాదన్నారు. బలహీన వర్గాలకు చెందిన నాలాంటి నేతలు ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకుంటే ఓర్వలేక కొందరు కేసుల పేరుతో దుష్ప్రచారం చేస్తూనే ఉంటారని వారి గురించి పట్టించుకోనని తెలిపారు.మానవీయ కోణంలో మహబూబ్ నగర్‌ను అభివృద్ధి చేస్తాం. సీఎం కేసీఆర్ సహకారంతో జిల్లాను నెంబర్ వన్ గా చేయడమే మా లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తన అనుచరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామనికి చెందిన కొల్లూరి నాగయ్య(68) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఅభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, కేసీఆర్ సేవదల్ మండల్ అధ్యక్షు సున్నపు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కావలి రాజు, వెంకటేష్ జంగయ్య, నర్సింలు, చంద్రయ్య పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంటరీ ప్రదర్శన

- చింతలకుంట అంజన్న మొక్కులు తీర్చుకున్న మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని పాత పల్లి చింతలకుంట అంజన్న ఆలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం మంత్రి కుటుంబ సభ్యులు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. వేలాదిమంది కార్యకర్తల సమక్షంలో కూర్చుని మంత్రి డాక్యుమెంటరీని తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయంలో రాజకీయ ప్రసంగాలు చేయవద్దని భావిస్తున్నట్లు మంత్రి అన్నారు. ఎన్నికల్లో అపోజిషన్ వాళ్ళ గురించి చర్చ జరగాల్సిన అవసరం లేదని మనం చేసిన అభివృద్ధిని చెప్పుకొని ప్రజల వద్దకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. తన మదిలో భవిష్యత్తులో ఐదు సంవత్సరాలలో చేయాల్సిన అభివృద్ధి ఉందని మంత్రి అన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన రెండు మండలాల కార్యకర్తలకు మంత్రి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పురపాలక మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేమతో మానసిక రోగులను ఆదరించండి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మన చుట్టూ మానసిక వ్యాధితో బాధపడుతున్న వారి ని ప్రేమతో ఆదరించాలని ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ మానసిక విభాగం హెచ్ ఓ డి అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ఆస్పత్రి ఆవరణంలో రోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కాలేజ్ విద్యార్థులు నాటకాల ద్వారా సదస్సుల ద్వారా రోగులకు అవగాహన ఎలా కల్పించాలని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మానసిక వ్యాధి ప్రమాదకరం కాకపోయినా ఈ సమాజంలో వారి పట్ల చిన్నచూపు చూస్తున్నా వారు ఉన్నారని తెలిపారు. తోటి మనుషులే వారిని ప్రేమతో ఆదరిస్తే మానసిక రోగులు తొందరగా కోలుకునే అవకాశం ఉందన్నారు. మా ఆస్పత్రి తరఫున నిరంతరం మానసికరావు రోగుల కోసం వివిధ రూపాలలో అవగాహన సదస్సులు నాటకాలు ద్వారా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జోషి ఎస్ ఎస్ ఆస్పత్రి డైరెక్టర్ ఆర్ రామ్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమం కాంగ్రెస్ వల్లనే సాధ్యం

- జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు



నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం జరగాలంటే కేవలం కాంగ్రెస్ వల్లే సాధ్యమని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో మంగళవారం మదనాపురం,తిర్మలాయపల్లె,దంతనూర్ గ్రామాల నుంచి వివిధ పార్టీల వారు జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడారు.ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తెలంగాణలోని ఆత్మబలిదానాలను చూసి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే కేసీఆర్ కుటుంబం ప్రజలందరినీ నట్టేట్లో ముంచిందన్నారు. పథకాల పేరిట కమిషన్లు తింటున్న నాయకులు ప్రజా పాలనను భ్రష్టు పట్టించారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు పరుస్తామని హామీ ఇచ్చారు.ప్రజలను చైతన్యపరచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, మండల ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్,నాయకులు భూమా కృష్ణ వర్ధన్, ఖాజామైనద్దిన్, చెట్లసాయిలు,రామకృష్ణ,వడ్డే బాలస్వామి, రాములు, మనివర్ధన్ రెడ్డి,వేమన్న ఆయాగ్రామాల నాయకులు,కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ రాష్ట్ర రజితోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 15 16 17 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక అన్నపూర్ణ గార్డెన్లో ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు రాఘవాచారితో కలిసి విలేకరులతో మాట్లాడారు. 3 రోజులపాటు జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభల్లో విద్యా అభిమానులు ఉపాధ్యాయులు పట్టణ ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంగం ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తిచేసుకుని 25 వేట అడుగు పెడుతున్న వేళ ఈ రజితోత్సవ మహాసభలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ మహాసభలలో విద్యారంగంలో స్థలం మార్పులపై సదస్సులు సెమినార్సు సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామస్వామి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంగించే వారిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీకి కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎన్నికల కోడ్ వచ్చిందని, ఎన్నికల నియమావళి ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీ నరసింహకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ ను ఏ పార్టీ ఉల్లంఘించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేందర్ రాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమ్మె విరమణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేస్తామని హెల్త్ డైరెక్టర్ హామీ ప్రకారం సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కు సమ్మె విరమించిన ఉత్తరాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 25 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరిగింది. 15 రోజులు గడిచినప్పటికీ ఈ ప్రభుత్వం స్పందించకపోవడంతో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముందు వేలాది మందితో ధర్నా నిర్వహించాం. ఈ సందర్భంగా హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు గారు, ఆశ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. ఆశల సమస్యలపై రూపొందించిన 18 డిమాండ్స్ ను డైరెక్టర్ గారికి వివరించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ గారు స్పందిస్తూ ఆశ వర్కర్ల కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీటితోపాటు పెండింగ్ పిఆర్సి, ఏరియర్స్, కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చూస్తామని సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని ఇతర పెండింగ్ బిల్లులో కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా డైరెక్టర్ గారు ఇచ్చిన హామీ ప్రకారం జిల్లాలో ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలియజేస్తున్నాం. అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే, రెండవ దఫా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అధికారులను కోరారు. జిల్లాలో ఈరోజు నుండి ఆశా వర్కర్లందరూ విధుల్లో చేరుతున్నట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాలో అధికారుల వేధింపులు, ఇతరత్రా ఇబ్బందులు పెట్టొద్దని, కక్ష సాధింపు చర్యలు చేయకూడదని, జిల్లా అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చంద్రకాంత్, ఆశ జిల్లా కార్యదర్శి సాధన, యాదమ్మ సావిత్రి, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేస్తామని హెల్త్ డైరెక్టర్ హామీ ప్రకారం సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, మంగళవారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ గారికి లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 25 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరిగింది. 15 రోజులు గడిచినప్పటికీ ఈ ప్రభుత్వం స్పందించకపోవడంతో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముందు వేలాది మందితో ధర్నా నిర్వహించాం. ఈ సందర్భంగా హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు , ఆశ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. ఆశల సమస్యలపై రూపొందించిన 18 డిమాండ్స్ ను డైరెక్టర్ గారికి వివరించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ స్పందిస్తూ ఆశ వర్కర్ల కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీటితోపాటు పెండింగ్ పిఆర్సి, ఏరియర్స్, కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చూస్తామని సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని ఇతర పెండింగ్ బిల్లులో కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా డైరెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం జిల్లాలో ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలియజేస్తున్నాం. అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే, రెండవ దఫా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అధికారులను కోరారు. జిల్లాలో మంగళవారం నుండి ఆశా వర్కర్లందరూ విధుల్లో చేరుతున్నట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాలో అధికారుల వేధింపులు, ఇతరత్రా ఇబ్బందులు పెట్టొద్దని, కక్ష సాధింపు చర్యలు చేయకూడదని, జిల్లా అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చంద్రకాంత్, ఆశ జిల్లా కార్యదర్శి సాధన, యాదమ్మ, సావిత్రి, అలివేలు, తదితరులు పాల్గొన్నారు..

రాజ్యాంగ హక్కుల అమలు కోసం సంతకాల సేకరణ



నవతెలంగాణ వనపర్తి

రాజన్న హకలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి విన్నవించేందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడారు. "భారతదేశంలో రెండవసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ నాయకత్వంలో ని ప్రభుత్వం, అట్టడుగు వర్గాలుగా ఉన్న దళిత, గిరిజన, మహిళలు,ఇతర పేదలపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలను అరికట్టాలని మరియు రాజ్యాంగ హక్కులు అమలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని, అమలు చేయాలని కోరారు. అందుకోసం సంతకాలు సేకరించి రాష్ట్రపతికి అందించనున్నట్లు తెలిపారు. భారతదేశంలో బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటులోని మందబలంతో ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా,లౌకిక తత్వాన్ని మంటగలిపే విధంగా, మానవత్వాన్ని మానవుల నుంచి దూరం చేసేలా ఉన్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో లిఖించబడిన భారత రాజ్యాంగాన్ని నియంతృత్వ పాలన వైపు మళ్లించడానికి రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా, నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం భారతదేశంలో నేడు పరిపాలన కొనసాగుతోందన్నారు. బిజెపి పాలన ప్రజా వ్యతిరేకమైనదని, లౌకిక తత్వానికి తూట్లు పొడిచే విధంగా, రాజ్యాంగాన్ని కాలరాచే విధంగా చేస్తూ దుష్ట పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ఆరాచక పాలన విధానాలను భారత దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపది ముర్ము కు సంతకాల సేకరణ చేసి పోస్ట్ చేస్తామన్నారు. కాబట్టి జిల్లా వ్యాప్తంగా జరుగు సంతకాల సేకరణలో ప్రజలందరూ పాల్గొని సంతకాల సేకరణను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదన్, గంధం చిన్న గట్టయ్య, నారాయణ, శ్రీనివాసులు, గట్టయ్య శేషన్న, జయమ్మ గంధం రాజు పాల్గొన్నారు.

యువకులు సమాజాన్ని మార్చాలి

• వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశీనాథ్



నవతెలంగాణ- ఆత్మకూర్

యువకులు సమాజాన్ని మార్చాలిలని కె . కాశీనాథ్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో ప్రగశీల యువజన సంఘం (పివైఎల్) ఉమ్మడి జిల్లా మహాసభ %వీ% అంజి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా లిప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర అధ్యక్షులు కె . కాశీనాథ్‌లి , లిపార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు సాంబశివుడులి లివనపర్తి డివిజన్ నాయకులు సి రాజులి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే నిరుద్యోగులకు "ఉద్యోగల జాతర" ఉంటుందని కెసిఆర్ ఉద్యమ సమయంలో ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత ప్రభుత్వ శాఖలలో లక్షలలో పోస్టులు ఖాళీగా ఉంటే వేలలో భర్తీ చేశారన్నారు.5లక్షల మంది అభ్యర్థులుంటే డి ఎస్ సి పోస్టులు 5వేలు పోస్టులు వేశారన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆశ చూపి మేనిఫెస్టో లో పెట్టి మోసం చేశారన్నారు. సమాజంలో అన్యాయాలు అక్రమాలు, దుర్నీతిపై యువకులు పోరాడాలని అన్నారు. యువకులంటే ధైర్యం సాహసంతో ప్రశ్నించాలని, ఎదిరించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో మతోన్మాదం పెరిగిపోయి ప్రజలను పట్టి పిడిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సనాతన ధర్మం పేరు తోటి కుల,మత పాతకాలం నాటి మూఢనమ్మకాల్లోకి ప్రజలను నె డుతున్నారని ఆయన అన్నారు. మూఢ నమ్మకాలపై యువకులు ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ప్రైవేటీకరణ, సరళీకరణ, నూతన ఆర్థిక విధానాలు దేశంలో వేగవంతంగా బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ఆదోని అంబానీలకు చౌక ధరకే అమ్మేస్తున్నారని, దేశంలో యువతకిచ్చిన రెండు కోట్ల ఉద్యోగాల సంగతి నరేంద్ర మోడీ మరిచిపోయిండన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను గాలికొదిలేసిందన్నారు. యువతకు ఉద్యోగు ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలన్నానీ డిమాండ్ చేశారు. అనంతరం నూతన ఉమ్మడి మహబూబ్నగర్ వనపర్తి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా అంజి నందిమల్ల ,ఉపాధ్యక్షులుగా మురళి నందిమల్ల ,ప్రధాన కార్యదర్శిగా %దీ% విజయ్ అమరచింత ,సహాయ కార్యదర్శిగా మన్యం మస్తీపూర్ ,కోశాధికారిగా బాల్ రెడ్డి దేవరకద్ర, సభ్యులుగా కరుణాకర్, వంశీ దేవా ,ప్రవీణ్‌లి ,11 మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పి వై ఎల్ నాయకులు మురళి, విజయ్, మన్యం, బాల్ రెడ్డి, కర్ణాకర్, వంశీ, దేవా ,ప్రవీణ్‌లి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేనట్లే

• ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

నవ తెలంగాణ ఇటిక్యాల

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే ఈ దేశం ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే నైతిక అర్హతను పాలకులు కోల్పోతారని వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. అలంపూర్ పట్టణం నుండి మొదలైన మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర 4 వ రోజు మంగళవారం మండల పరిధిలోని సాస నూల్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతు " ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటం చేస్తున్నారు. అన్ని పార్టీలు అంగీకరించి ఎస్సీ వర్గీకరణను చట్టరూపంలో తీసుకురావడానికి ముప్పై ఏళ్లుగా పోరాటం చేయాల్సి రావడం బాధాకరం అని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి చట్టాలు చేయడమే ప్రజాస్వామ్య ప్రభుత్వాల లక్షణమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేయాలి కానీ 75 ఏళ్లుగా మాదిగ ప్రజల కోసం ఏ ప్రభుత్వము పని చేయలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తెనే ప్రజాస్వామ్య అనే పదానికి పరిపూర్ణ అర్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగ, ఉప కులాల ప్రజలకు విద్యా ఉద్యోగాల్లో తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. కావున శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర నవంబరు 7 న హైదరాబాద్ కు చేరుకుంటుందని , మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, పాదయాత్ర కో ఆర్డినేటర్ నరేంద్ర బాబు మాదిగ. మస్తాన్ మాదిగ.. బీమన్న మాదిగ.. అయిజా రాజు మాదిగ.. రాజేష్ మాదిగ,. తదితరులు పాల్గొన్నారు



సారా అమ్మడం పై.. పోలీసులు తనిఖీ

నవతెలంగాణ - రేవల్లి

వనపర్తి జిల్లా రేవల్లి మండలం, రేవల్లి గ్రామానికి చెందిన గడ్డల కృష్ణయ్య అనే వ్యక్తి, గత కొద్దిరోజులుగా తన ఇంట్లో సారాను అమ్ముతున్నదని, నమ్మదగిన సమాచారాన్ని, అపరిచితులు అందించిన మేరకు, సారా అమ్ముతున్నట్లు నిర్ధారించుకొని, రెవల్లి మండల ఎస్సై శివకుమార్ తన బృందంతో సదరు కృష్ణయ్య ఇంటి పరిసరాలను మరియు కృష్ణయ్యకు సంబంధించిన తదితర స్థలాలను తనిఖీ చేయగా, సారా అమ్ముతున్న మాట వాస్తవమేనని తేలడంతో కృష్ణయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రేవల్లి మండల ఎస్సై శివకుమార్ తెలిపారు.

అధికారులు ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా,

పారదర్శకంగా నిర్వహించాలి

• వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలో ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి నిజాయితీతో భేదాభావం లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో నోడల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సర్విలియన్స్ బృందాలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అక్టోబర్, 9 మధ్యాహ్నం నుండి రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున వనపర్తి నియోజకవర్గంలో సైతం నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలియాన్ టీం ల బాధ్యతలను తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. వనపర్తి జిల్లాలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 24/7 పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. జిల్లాలోని నలుమూలల చెక్ పోస్ట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా , ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు. సి.విజి యాప్ ద్వారా కానీ 1950 టోల్ ఫ్రీ లేదా కంట్రోల్ రూం కు ఫిర్యాదులు వస్తె 15 నిమిషాల్లో నే చేరుకునే విధంగా లొకేషన్ లు చూసి ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యాత్మక ప్రదేశాలలో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకొలేని పక్షంలో కంట్రోల్ రూం కు లేదా 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. వనపర్తి లో ఎక్కడైనా సమస్యలు ఉంటే లిసి విజిల్ యాప్‌లి ద్వారా ఫిర్యాదు చేసే విధంగా ఎన్నికల కమిషన్ యాప్ రూపొందించిందని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో కంప్లైంట్ ని చేదించి సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. లేని పక్షంలో కేంద్ర ఎన్నికల కమిషను ఫిర్యా దు చేరుకుంటుందని తెలిపారు. పౌరులు ఎవరైనా ఎన్నికలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 1950 హెల్ప్ లైన్ 24/7 అందుబాటులో ఉంటుందని అన్నారు. జిల్లాలో స్టాటిస్టిక్ సర్వలెన్స్ టీం (%టారం%) చురుకుగా పని చేయాలని ఎక్కడైనా 50వేల రూపాయల కన్నా అధికంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే ఎలాంటి ఆధారాలు లేకుండా సందేహాస్పదంగా ఉంటే దానిని వెంటనే సీజ్ చేయాలని తెలిపారు. 10 లక్షల రూపాయల వరకు సరైన ఆధారాలు ఉంటే సీజ్ చేయము కానీ ఇన్కమ్ టాక్స్ వారికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ విలువ గల వస్తువులు ఉన్నా వీడియో, సిసి టీవీ కవరేజ్ చేస్తూ సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల స్టార్ క్యాంపెనర్ వద్ద పార్టీ కార్యకలాపాల కోసం రసీదుతో కూడిన ఒక లక్ష రూపాయల వరకు అనుమతించవచ్చని, లక్ష నుండి పది లక్షల వరకు ఉన్నచో ఇట్టి సమాచారాన్ని ఇన్కమ్ టాక్స్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం, లేదా ప్రలోభాలకు గురిచేయడం లాంటి ఏ కార్యక్రమం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదాహరణకు పెండ్లీలు, పండగల పేరుతో భోజనాలు ఏర్పాటు చేయడం, కానుకలు ఇవ్వడం వంటివి చేయరాదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి అధికారి సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఎన్నికల విధులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.





రాజకీయ చర్చా వేదిక..

• వాట్సప్ అడ్మిన్ లకు వార్నింగ్..!?
• అభివృద్ధి జరగలేదు ..జరుగుతుంది
• సోనియమ్మ ఇచ్చింది.. అమరుల మరిచారు
• గుప్త నిధులు తవ్వారు.. కమిషన్లు దండుకున్నారు
• గుండాయిజం సాగదు.. మూడోసారి తప్పదు
• వాడు స్థానికుడా..? వీడు అయితే ఏందంట..
• అధికారంలోకి వస్తే రా.. వస్తే చూపిస్తారా
• మెసేజ్ లతో విసుగు పుట్టిస్తున్నా వైనం

'ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది.డిసెంబర్ నాటికి ఎన్నికలు పూర్తయి ఫలితాలు. అంటూ వాట్సప్ గ్రూపులో జోరుగా ప్రచారం జరుగుతుంది. రాజకీయ చర్చ వేదికలు అంటూ ఏర్పాటైన వాట్సాప్ గ్రూపులో ఎంతో ఆదర్శవంతంగా రాజకీయ చర్చలు జరగాలని ఆశించిన వారికి అనుకున్నా వారికి నిరాశే మిగిలింది అని చెప్పవచ్చు. చర్చలు కాస్త పక్కదారి పట్టాయి తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకునే స్థాయికి బల్మూరు రాజకీయ చర్చా వేదిక మారింది. ఈ సందర్భంలో వాట్సాప్ గ్రూపు అడ్మిన్ లను పోలీసులు హెచ్చరించారా.. అందుకేనేమో పోటీపడి తిట్టుకునే మెసేజ్లు తక్కువైనాయి అని గ్రూప్లో సభ్యులు కొందరు చర్చించుకుంటూ ఉండగా.. లేదు లేదు ఆయా పార్టీల అసెంబ్లీ స్థాయి నాయకులే పిల్చి మందలిచ్చినట్లుంది అందుకేనేమో ఈమధ్య మెసేజ్ తో ఫోన్లు నిండా లేదు అని కొందరు అనుకుంటున్నారు. ఏం రాజకీయ వేదిక గ్రూపులో మీకంటే వయసులో పెద్దోళ్ళం కూడా ఉన్నామని చూసి మాట్లాడండి అని పెద్దలు మందలించినట్టు సమాచారం.అందుకేనేమో తగ్గాయి కాబోలు కొందరు అంటుండగా ఏది ఏమైతేనేమి ఫోన్లలో మెసేజ్లతో హ్యాంగ్ అవడం తప్పిందంటున్నారు. మరికొందరు. రాజకీయ చర్చ వేదికలో ప్రధానంగా మెసేజ్లు ఎలా సాగుతున్నాయి అనే వివరాలతో ' నవ తెలంగాణ కథనం..



నవతెలంగాణ -బల్మూరు

కాంగ్రెస్ పార్టీ ఏండ్ల తరబడి పరిపాలన చేసి ఏం లాభం తమ సొంత లాభం చూసుకున్నారు తప్ప.. అందుకే కాంగ్రెసును ప్రజలు నమ్మడం బందు చేసింద్రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక ఇప్పుడు అభివద్ధి జరుగుతుంది. రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అయింది ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని మరి కొందరు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్.. రజాకార్ల ఏలుబడిలో సైతం కమ్యూనిస్టులతో కలిసి పోరాడి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా భూములు దక్కించుకున్న వారికి కౌలుదారి చట్టం ద్వారా భూములు దక్కించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ హయాంలోని ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం బ్యాంకులు జాతీయకరణ చేయడం. ప్రజా సంక్షేమ పథకాలు ప్రారంభించింది కాంగ్రెస్ హయాంలోని వాదించడం మానుకో.. అటు వాదిస్తుంటారు. బీజేపీ,బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకటేనట్టు మరి కొందరు ఆలోచన. రాజకీయంగా ప్రకటనలు పడుతున్నట్టు నటిస్తూ ప్రజలను అయోమయం చేస్తున్నారు. గుర్తుపెట్టుకో బాబు.. కాంగ్రెస్ అయినది అంటూ కాదు, టీఆర్ఎస్ ,బీజేపీ అంటూ కాదు అవును అంటూ మెసేజ్లు నింపుతారు.దీంతో గ్రూపులో సభ్యులు విసిగెత్తిపోతున్నారు. గుప్త నిధులు తవ్వుతున్నారు నల్లమలలో ఏ రాజకీయ పార్టీ చేయలేనిది టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గుప్తనిధులతో జోరుగా పెరిగాయి. అవతలి వారు ఇందిరమ్మ ఇండ్లలో కమిషన్లు దండుకున్నారని ఆరోపిస్తున్నారు. వాడు స్థానికుడా ? ఈ ప్రాంతం వాడు కాదు నీ ప్రాంతం మీద అభిమానం లేదు. ఈ ప్రాంతంలో ప్రాంతం వారు కాదు ఈసారి ఓడించాలి.. అని ఒకరు పెడితే వాడు వీడు స్థానికుడైతే ఏంది? ఏమైతది అభివద్ధి ఎంతో అభివద్ధి జరిగింది. ఇలా కోటా కోటిగా మెసేజ్లు చూసి తట్టుకోలేక మెసేజ్లను సైతం చదవలేక పోతూ డిలీట్ చేస్తున్నామంటూ వాడుతున్నారు గ్రూప్ సభ్యులు. మీ నాయకుడిని నేను తిట్టాను రా ఒరేయ్ అని అంటే మీ నాయకుని తిట్టాను రా ఒరేయ్ అని మెసేజ్లు పెట్టుకుంటూ కొందరు టార్గెట్ చేస్తూ మాట్లాడుతూ మిగతా సభ్యులందరినీ డిస్టర్బ్ చేస్తున్నారని వాపోతున్నారు.మళ్లీ అధికారంలోకి వస్తే చూపిస్తారా తడాఖా అంటూ ఒకరంటే వస్తే చూపిస్తాం రాకంటూ చేస్తుంది గ్రూప్ సభ్యులను తప్పుడు సమాచారాలను రెచ్చగొట్టే మెసేజ్లను పంపిస్తూ చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. ఏది ఏమైనా ఈ మధ్యకాలంలో రాజకీయ చర్చా వేదికలో మెసేజీలతో ఫోన్లు నిండడం హ్యాంగ్ అవర్ కావడం తగ్గిందని ఎవరు మందలించారు. కానీ మొత్తం మీద తగ్గింది అటూ గ్రూప్ సభ్యులు కొంత ఉపశమనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత గ్రూప్ అడ్మిన్ లు కూడా అలాంటి వారిని డిస్మిస్ చేసి సరైన రాజకీయ చర్చ వేదికను నడపాలని గ్రూప్ సభ్యులు కోరుతున్నారు.



పట్టుదల వదలని విక్రమార్కుడు దంగట్ల శివరాం రెడ్డి





నవ తెలంగాణ- రేవల్లి

రేవల్లి మండలం రేవల్లి గ్రామానికి చెందిన దంగట్ల శివరాం రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా రేవెల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను జరిగే విధంగా ఆయా డిపార్ట్మెంట్ లను సంప్రదించి రేవల్లి గ్రామ ప్రజల కొరకు తన యొక్క అంకిత భావాన్ని చూపిస్తున్నారు.

"డ్రైనేజీ నిర్మాణం"

రేవల్లి గ్రామంలో గత కొంతకాలంగా మురుగునీటి కాలువల పరిస్థితి ఉదయనీయంగా ఉంది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు దంగట్ల శివరాంరెడ్డి గారికి తెలియజేయగా, గ్రామ ప్రజలు అడిగిందే తడవుగా, రేవల్లి గ్రామ సర్పంచ్ గౌతమీ శివరామిరెడ్డి గారిని సంప్రదించి, వారితో చర్చించి మురుగునీటి కాలువల స్థానంలో డ్రైనేజీ నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ విధంగా చేపట్టడం వల్ల రేవల్లి గ్రామ ప్రజలు దంగట్ల శివరాం రెడ్డి గారిని నాయకుడు అంటే ఈ విధంగా ఉండాలని కొనియాడారు.

"లో వోల్టేజి విద్యుత్తు సమస్య"

రేవల్లి గ్రామంలో గత రెండు సంవత్సరముల నుండి ఒక ప్రాంతం లో వోల్టేజ్ విద్యుత్తు సమస్యతో ప్రజలు బాధపడుతున్నారు. ఇదే విషయాన్ని దంగట్ల శివరాం రెడ్డి గారికి తెలియజేయడంతో, శివరాం రెడ్డి గారు రెవల్లి మండల స్థానిక విద్యుత్తు అధికారి అయిన శ్రీశైలం గారిని సంప్రదించి, రేవల్లి గ్రామంలో పలు కాలనీలను సందర్శించి ఆయా కాలనీలో గల సమస్యలను దగ్గరుండి విద్యుత్తు అధికారికి విన్నవించి, అదేవిధంగా ఈ లో ఓల్టేజి విద్యుత్ సమస్య గురించి మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారికి విన్నవించి, తద్వారా జిల్లా విద్యుత్తు అధికారి అయిన నాగేంద్ర కుమార్ గారు మరియు డివిజనల్ విద్యుత్ అధికారి అయిన నరేంద్ర కుమార్ గార్ల సహకారంతో వెళ్లి, రేవల్లి మండల విద్యుత్ అధికారికి తగు సూచనలను ఇప్పించి రేవల్లి మండల గ్రామంలో లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను లేకుండా చేయడానికి పనులు ప్రారంభించడం జరిగింది. దీనికి గాను రేవల్లి గ్రామ ప్రజలు తంగట్ల శివరాం రెడ్డి గారికి తమ యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



ఈ విషయమై రేవల్లి మండల విద్యుత్ అధికారి శ్రీశైలం గారిని వివరణ కోరగా, ఈ లో ఓల్టేజి సమస్యను, రేవల్లి గ్రామ సర్పంచ్, గౌతమి శివరాం రెడ్డి గారు, రేవల్లి మండల బీఆర్ఎస్ నాయకులు దంగట్ల శివరాం రెడ్డి గారితో పాటు రేవల్లి గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన మాట వాస్తవమేనని, రెవల్లి గ్రామంలో ఆయా కాలనీలలో విద్యుత్ సమస్య ఉన్న మాట కూడా వాస్తవమేనని తెలియజేస్తూ, పై అధికారుల ఆదేశాల ప్రకారం త్వరలోనే ఈ విద్యుత్ సమస్యను పరిష్కారం చేస్తానని రేవల్లి మండలం విద్యుత్ అధికారి శ్రీశైలం గారు తెలియజేశారు. ఈ విధంగా దంగట్ల శివరాం రెడ్డి గారు రేవల్లి మండల కేంద్రంలో గల విద్యుత్ సమస్యలను తీర్చడంలో ప్రజల పక్షాన నిలబడి రేవల్లి గ్రామ ప్రజల హృదయాలలో చిరస్మరణీయ ముద్ర వేసుకున్నారు.

"నూతన పాఠశాల భవన నిర్మాణంలో ముఖ్య పాత్ర"

రేవల్లి మండల కేంద్రంలో గత 15 సంవత్సరాల నుండి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల మరమ్మత్తుల నోచుకోక, వర్షం వచ్చినప్పుడు వర్షపు నీళ్లన్నీ కూడా బడిలోకి వచ్చి బడి పిల్లలకు నాన్న ఇబ్బందిగా ఉండేది. గోడలన్నీ కూడా పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థకు చేరుకునే సమయంలో, దంగట్ల శివరాం రెడ్డి గారు ముందుకు వచ్చి మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి సహకారంతో ప్రాథమిక ఉన్నంత పాఠశాల ఉన్న స్థానంలోనే నూతన ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మింపజేసి, తరగతి గదులలో విద్యార్థినీ విద్యార్థులు కూర్చోవడానికి వీలుగా రంగురంగుల బల్లలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భవన నిర్మాణంలో చేయూతనందించిన మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారికి రేవల్లి గ్రామ ప్రజలు తమ యొక్క కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ విధంగా దంగట్ల శివరామిరెడ్డి గారు, నూతన పాఠశాల భవన నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించినందుకు గాను, రేవల్లి గ్రామ ప్రజలు తమ యొక్క ఆనందాన్ని, ఒకానొక సమావేశంలో హర్షధ్వానాలతో వ్యక్తపరిచారు. దంగట్ల శివరాం రెడ్డి అంటే "పట్టుదల వదలని విక్రమార్కుడు" అని కితాబునిచ్చారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం

రేవల్లి గ్రామము మండలం గా మారి ఆరు సంవత్సరములు అయినప్పటికీ, మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఇంతవరకు నిర్మింపబడలేదు. దీని విషయమై రేవల్లి గ్రామం ఎస్సీ సోదరులు శివరాం రెడ్డి గారిని సంప్రదించగా, వారు ఈ విషయాన్ని ప్రియతమ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి సముఖమునకు తీసుకువెళ్లి వారితో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ ప్రాముఖ్యతను వివరించి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు రేవల్లి గ్రామం లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణము తొలిదశ పూర్తి చేసుకుని, పూర్తి కావడానికి సన్నద్ధంగా ఉంది. ఈ విధంగా చొరవ చూపి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణమునకు సహకరించిన మంత్రి గారికి మరియు శివరాం రెడ్డి గారికి ఎస్సీ సోదరులు రేవల్లి గ్రామం మరియు మండలం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

సోషల్ మీడియా పై పోలీస్ ల నిఘా :సీఐ విష్ణువర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ - కందనూలు



ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియాలో ఎవరైనా. ఇతర వ్యక్తులను గానీ, పార్టీ లను గానీ రెచ్చగొట్టే విధంగా గానీ, కించపరిచే విధంగా గానీ, అవమాన పరిచే విధంగా గానీ పోస్టులు పెట్టి తద్వారా రెండు గ్రూప్ ల మధ్య వైషమ్యాలు సృష్టించడానికి ప్రయత్నించిన ఎడల అట్టి వ్యక్తుల పైన కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం ఖఠీనమైన చర్యలు తీసుకోబడును.. కావున గ్రూప్ అడ్మిన్ లు అందరూ మిమి గ్రూప్లలోని సభ్యుల గురించి తెలుసుకొని వుండవలెను. పై విధమైన చర్యలకు ఎవరైనా పాల్పడే అవకాశం ఉంటే అట్టి వారిని గ్రూప్ నుంచి డిలీట్ చెయ్యాలి లేని యెడల వాళ్ళు చేసే చర్యలకు అడ్మిన్ లు బాధ్యత వహించాల్సి వస్తుంది...

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- జిల్లా ఎన్నికల అధికారి పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు



భారత ఎన్నికల సంఘం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో వుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కంట్రోల్ రూమ్ కాల్ సెంటర్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ శిబిరంలో కలెక్టర్ మాట్లాడుతూ. కాల్ సెంటర్ కంట్రోల్ రూమ్ ఎంజీఆర్ఎస్ డిసిసి పోర్టల్ సి విజిల్ యాప్ల పర్యవేక్షణ మరియు ఫిర్యాదుల స్వీకరణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. 24/7 విధులు నిర్వహించి, ఎన్నికలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సందేహాలు నివృత్తి చేయడంతో పాటు ఫిర్యాదులపై తక్షణమే స్పందించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఫిర్యాదుల విభాగం అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. శిక్షణలో పొందిన ప్రతి అంశాన్ని తూచా తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు నర్సింగ్ రావు, కృష్ణ, రమాదేవి, నరేష్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

12 న జాబ్ మేళా

నవతెలంగాణ- కందనూలు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల శ్రీపురం రోడ్డు నాగర్ కర్నూల్ లో 12- గురువారం జాబ్ మేళా నిర్వహించబడును. ఈ మేళా యందు 2018 నుండి 2023 వరకు ఏదైనా పదవ తరగతి, ఇంటర్ ,డిప్లమా ఇంజనీరింగ్ డిగ్రీ ,డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరు..ఇంగ్లీష్ లో మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలి ఆసక్తి గల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటా తో కళాశాల యందు సంప్రదించగలరు. వివరాలకు ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదనా శర్మ 9440842201 సంప్రదించగలరు.

ఇరువురిపై కేసు నమోదు

- ద్విచక్ర వాహనం జప్తు
- ఎక్సైజ్ సిఐ కృష్ణ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నిషేదిత నాటు సారాను తరలిస్తున్న వేర్వేరు ఘటనలో ఇరువురిపై కేసు నమోదు చేసి ఒక ద్విచక్ర వాహనంను జప్తు చేయడం జరిగిందనిఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపారు. మంగళవారం నాడు అచ్చంపేట పట్టణం, లింగాల మార్గంలో రూట్ వాచ్ నిర్వహించుచుండగా మోతీలాల్ అనే వ్యక్తి గోపాల్‌నగర్ తాండా నుండి అచ్చంపేటకు తన ద్విచక్ర వాహనంలో 7.5 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి, ద్విచక్ర వాహనంను జప్తు చేశామని అన్నారు. అలాగే అచ్చంపేట మండలంలోని కన్య తండా, శివారు తండాలలో రైడ్స్ నిర్వహించి 15 లీటర్ల నాటు సారా, 50 కిలోల నల్ల బెల్లం, 530 లీటర్ల బెల్లం ఊట పానకాన్ని పట్టుకొని శివారు తండాకు చెందిన నిర్మల పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. దొరికిన వస్తువుల మొత్తం విలువ దాదాపు 78 వేల 500 రూపాయలు వుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన నాటు సారాను కలిగి ఉన్న, తయారీకిఉపయోగించే నల్ల బెల్లం అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని, శిక్షలు తీవ్రంగా ఉంటాయని, ఎవరు కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడి తమ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్లు బాలరాజు, సతీష్ కుమార్, సిబ్బంది ప్రకాష్, ఆంజనేయులు, బాలయ్య, నవీన్ పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని జొన్నల బోగుడ తాండ, మారేడు మాన్ దీన్నే తండాలలో మంగళవారం నాగర్ కర్నూల్ బిఎఫ్ టి మరియు కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి నట్టు కొల్లాపూర్ సిఐ ఏడుకొండలు తెలిపారు. ఈ దాడులలో 600 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసి 30 లీటర్ల నాటు సారాను ఒక హీరో హెూండా ఫైన్ బైక్ స్వాధీన పంచుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కొల్లాపూర్ సిఐ ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటు సారాను తయారుచేసిన, నాటు సారాకు సంబంధించిన వస్తువులను అమ్మిన, నాటు సారాను అమ్మిన సట్టారీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ దాడులలో నాగర్ కర్నూల్ బిఎఫ్ టి సిబ్బంది, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలీల గోత్రనామాల వంశవృక్షం పంపిణీ

- పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

పద్మశాలీయుల 108 గోత్ర నామాలతో కూడిన వంశ వృక్షము లామినేషన్ ఫోటో ని అచ్చంపేట మండల పద్మశాలి కుల బాంధవుల ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగిందని పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్ తెలిపారు. మంగళవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశాలీలు తమ గోత్ర నామాల వివరాలు తెలియని వారికి వంశ వృక్షం ద్వారా తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, కోశాధికారి బోడ రవీందర్, మ్యాకల సత్యనారాయణ, గంజి సుధాకర్, ఎల్లికంటి కృష్ణయ్య, రంగ రాజు, గంజి రమేష్, కోకల సంతోష్, మాకం సైదులు, కుకుడాల శ్రీనివాసులు, సాక వెంకట్, నామని శ్రీనివాసులు, క్యామ శేఖర్ లు పాల్గొన్నారు.



లక్షకు పైగా బ్యాంకు ఖాతాల లావాదేవీల వివరాలు సమర్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని 3 నియోజకవర్గాల పరిధిలోని వివిధ బ్యాంకులలో లక్షకు పైగా లావాదేవీలు జరిగిన బ్యాంకు ఖాతా వివరాలను బ్యాంకర్లు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఆస్పత్రులు, భూ క్రయ విక్రయాలు, వివాహాలకు సంబంధించి నగదు, బంగారం తీసుకెళితే సంబంధిత ఆధారాలు కచ్చితంగా చూపాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అవి నిబంధనలు బ్యాంకులకు కూడా వర్తిస్తాయని లావాదేవీల తరలింపు విషయంలో బ్యాంక్ అధికారులు స్పష్టమైన పత్రాలను వెంబడి పెట్టుకుని లావాదేవీలను తరలించాలని ఆదేశించారు. బ్యాంకు వినియోగదారుడు లక్షకు పైగా లావాదేవీలు జరిపితే అందుకు పత్రాలను సమర్పించాల్సి ఉందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జాతీయ బ్యాంకు పరిధిలో నూతనంగా కరెంట్ అకౌంట్ పొందాల్సిందని చెక్ బుక్ లను తప్పనిసరి వినియోగించాలన్నారు. ఎన్నికల్లో చేసే ఖర్చు వివరాలను బ్యాంక్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆన్లైన్ యూపీఐ, గూగుల్ పే, ఫోన్ పే లావాదేవీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గత మూడు, నాలుగు నెలల కు ముందు నుంచి ఎక్కువ మొత్తంలో డబ్బు జమ అయిన అకౌంట్లో వివరాలు కూడా సేకరించి, వాటి లావాదేవీల అంశంలో పరిశీలించాలన్నారు. ఏటీఎం రీఫిలింగ్ , లేదా ఆయా బ్యాంకులకు డబ్బు రవాణా చేసే క్రమంలో ప్రైవేటు ఏజెన్సీలు, వారి సిబ్బంది నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకులు వారి సిబ్బంది తప్పనిసరిగా ఐడి కార్డులను ధృవపత్రాలను వెంటబెట్టుకోవాల్సి ఉంటుందని, లేదంటే డబ్బు అక్రమ సరఫరా కిందే పరిగణలోకి వస్తుందన్నారు. అలాంటి వారిపై ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఏవైనా సందేహాలు అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు జిల్లా ఎన్నికల వ్యయ అధికారికి సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎప్పటికప్పుడు ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను బ్యాంకర్లు తూచా తప్పకుండా అమలు పరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి శ్రీనివాసు బాబు, ఎన్నికల తహసిల్దార్ జాకిర్ అలీ, వివిధ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై ఫిర్యాదుకు సీ విజిల్ యాప్ ను వినియోగించండి.

నవతెలంగాణ కందనూలు



ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దుష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు, విడియోలను సీ విజిల్ యాప్లో అప్లోడ్ చేస్తే.. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ స్పష్టం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూలు, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని ప్రజలు సి సివిజన్ యాప్ ను వినియోగించుకోవాలని కోరారు.

ఎలా వినియోగించాలి

మీ దగ్గర స్మార్ట్‌ఫోన్ ఉంటే గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి సీవిజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అయితే మీ ఫోన్‌లో స్పీడ్ ఎక్కువగా ఉండే ఇంటర్నెట్ కనెక్షన్, జీపీఎస్ యాక్సెస్ తప్పనిసరి. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ జెల్లీబీన్ కంటే ఎక్కువగానే ఉండాలి. అన్ని స్మార్ట్‌ఫోన్లకు ఈ యాప్ సపోర్ట్ చేస్తుంది. ఎన్నికల్లో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్టు మీకు తెలిస్తే రహస్యంగా ఫోటోలు తీయాలి. వాటిని సీవిజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు తెలపాలి. రెండు నిమిషాల నిడివిగల వీడియో కూడా అప్‌లోడ్ చేయొచ్చు. ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉండాలి. అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా మీరు కంప్లైంట్ చేయొచ్చు. అంతేకాదు... ఎవరైనా సభలు, సమావేశాల్లో విద్వేషపూరితంగా కామెంట్స్ చేసినా ఫిర్యాదు ఇవ్వొచ్చు.

సీవిజిల్ యాప్‌లో కంప్లైంట్ ఇస్తే చర్యలు తీసుకుంటారా?

మీరు పంపిన ఫోటోలు, వీడియోలు నేరుగా భారత, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వెళ్తాయి. జీపీఎస్ ట్రాక్ చేసి లొకేషన్ మ్యాప్ చేస్తారు. అక్కడ్నుంచి సమీపంలో ఉన్న డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్‌కు వెళ్తాయి. వాటిని మీ లొకేషన్‌కు దగ్గర్లో ఉండే ఎన్నికల బృందాలకు సంబంధిత అధికారులు పంపిస్తారు. వెంటనే స్పెషల్ పార్టీ రంగంలోకి దిగి అక్రమాలను అడ్డుకుంటాయి. ఇప్పటివరకు కొన్ని ఫిర్యాదులపై ఇలాగే చర్యలు తీసుకున్నారు. ఇదంతా కొన్ని నిమిషాల్లోనే జరిగిపోతుంది. మీరు కంప్లైంట్ ఇచ్చినప్పుడు మీకు యూనిక్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ద్వారా మీ కంప్లైంట్ స్టేటస్ తెలుసుకోవచ్చు. కంప్లైంట్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి. ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా మీకు ఫీడ్‌బ్యాక్ వస్తుంది.బాధ్యతగల పౌరులు ఈ యాప్‌ను ఉపయోగించుకుంటే ఎన్నికల్లో నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడ్డట్టే. కాబట్టి బాధ్యత గల పౌరులుగా మీరు కూడా ఎన్నికల్లో అక్రమాలపై కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే సీవిజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ కోరారు.సి విజిల్ నోడల్ అధికారి ఇ డిస్టిక్ మేనేజర్ నరేష్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీ విజిల్ 24 గంటలు పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఊరుకొండలో అర్హులకు అందని దళిత బంధు..

- గ్రామంలో గ్రామస్తులు ర్యాలీ
- ఎమ్మెల్యే, సర్పంచ్ దిష్టిబొమ్మలను దగ్ధం



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలో అర్హులైన వారికి ఇవ్వకుండా అధికార పార్టీ సర్పంచ్ కు, వార్డ్ మెంబర్లకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, ఏసీ కార్లు, పెద్ద పెద్ద బిల్డింగులు ఉన్న వారికి దళితబంధు ఇవ్వడంపై సోమవారం గ్రామానికి చెందిన దళితులందరూ, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దిష్టిబొమ్మను, సర్పంచ్ కొమ్ము రాజయ్య దిష్టిబొమ్మలను డప్పులతో ప్రధాన వీధుల గుండా శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సూపరింటెంట్ లక్ష్మమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఊరుకొండ గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. ఊరుకొండ మండల కేంద్రంలో నిరుపేదలకు ఇవ్వవలసిన దళితబంధు సర్పంచులకు, వార్డ్





మెంబర్లకు, గవర్నమెంట్ జాబ్ ఉన్నవాళ్లకు, ఒకే ఇంట్లో అన్నదమ్ములకు, ఏసీ కార్లలో తిరిగే వాళ్లకు దళిత బంధు ఇవ్వడం ఏమిటని ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన నిరుపేద దళితులందరూ ఆగ్రహంతో ఎంపీడీవో ఆఫీస్ ముందు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మరియు ఊరుకొండ సర్పంచ్ రాజయ్య దిష్టిబొమ్మలను ఊరుకొండ గ్రామస్తులు దహనం చేసి.. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో గృహలక్ష్మి, బీసీ బందు, దళిత బంధు పథకాలు అర్హులైన వారికి కాకుండా అన్ని విధాలుగా ఉన్నతంగా ఉన్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, భూస్వాములకు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులు చిన్నపిల్లలతో సమానం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు
- ఘనంగా అంతర్జాతీయ మానసిక మరియు ఆరోగ్య దినోత్సవం



నవ తెలంగాణ- కందనూలు

మానసిక వికలాంగులు చిన్నపిల్లలతో సమానమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల అనుసారం జిల్లా న్యాయ సేవా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానసిక మరియు ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ సదన్ ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసికంగా బాధపడుతున్న విద్యార్థులను సమావేశపరిచి వారి వాస్తవిక స్థితిగతులను వారి తల్లిదండ్రుల ద్వారా అధ్యయనం చేయడం జరిగింది. ఇట్టి మానసిక వికలాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకు రాగలరు సమాజంలో గౌరవపదంగా జీవించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఇప్పి మానసిక వికలాంగులు చిన్నపిల్లలతో సమానము ఈ కార్యక్రమంలో న్యాయవాదులు విద్యార్థులకు తమ వంతు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వారికి చిరు బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ కార్యదర్శి శ్రీమతి సబిత , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి మౌనిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునందన్ రావు కార్యదర్శి పర్వత్ రెడ్డి న్యాయవాదులు మరియు న్యాయ సేవా విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది కేశవరెడ్డి దేవిక పాల్గొన్నారు.

జనరల్ ఆస్పత్రి ల్యాబ్ టెక్నీషియన్ పై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న జనరల్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్స్ విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్ డిమాండ్ చేశారు. ఆసుపత్రి ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెస్టుల కోసం రోగులు రక్తం ఇస్తే ఒకరి టెస్టుల రిపోర్టు మరొకరికి ఇస్తున్నారని దీంతో రోగులు ఆందోళన గురవుతున్నారన్నారు. దీనివల్ల ఒకరికి ఇవ్వాల్సిన వైద్యం మరొకరికి అందిస్తున్నారని అన్నారు అంతేకాకుండా రోగులు కూడా ఆందోళన గురయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు ఎప్పుడు ఉండలేదు ఎవరికి తెలియడం లేదన్నారు. ఆస్పత్రి పర్యవేక్షణ చేయడం లేదని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లా అధికారులు వెంటనే పర్యవేక్షించి సూపర్డెంట్ పై లాబ్ టెక్నీషియన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు చింత శివకుమార్ ,శివరాం, సత్యనారాయణ, రమేష్ తదితరులు ఉన్నారు

ప్రజలకు అందుబాటులో ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కలెక్టర్ వల్లూరు క్రాం తి సూచించారు. నల్గొండలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ గా పనిచేస్తున్న జీ. కాంతమ్మ పదోన్నతిపై జోగులాంబ గద్వాల జిల్లా పరి షత్ సీఈవోగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లా డారు. ముందుగా కలెక్ట ర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

పకడ్బందీగా ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

- జోగులాంబ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్



నారాయణపేటటౌన్ : ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలని జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్.ఎస్ చౌహన్ అన్నారు. మంగళవారం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్ చౌహన్ నారాయణపేట జిల్లా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి పూలబొకె అందించారు. అనంతరం సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అధికా రులకు సూచించారు. నారాయణపేట - కర్ణాటక బార్డర్‌లో జిల్లా సరిహ ద్దు భద్రత చెక్ పోస్టులను, అంతర్ జిల్లా చెక్ పోస్టను పకడ్బందీగా నిర్వహి ంచాలన్నారు. కర్ణాటక నుంచి జిల్లాలోకి అక్రమ డబ్బు, మద్యం, తదితర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా చూడాలని, వాటిపై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిధిలో బోర్డర్ చెక్పోస్టులలో 24 గంటలు సిబ్బంది సంబంధిత అధికా రుల సమన్వయంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని సూచిం చారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. నేటి నుంచి చెక్ పోస్టు పక్కాగా అమలు చేయాలని అలాగే లోకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ బెల్ట్ షాప్ లపై దా డులు నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడి యాలో ఫేక్ మెస్సెజ్‌లను ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని రౌడీలు, సస్పెక్ట్‌ల పై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు తనిఖీ నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే వారినీ బైండ్ ఓవర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఆయుధాలు, లైసెన్స్ ఆయుధాలు ఉంటే వెంటనే సరెండర్ చేసే విధంగా చూడాలని ఆదేశించారు. స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు పారద ర్శకంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ లు కే.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐ లు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి, రమ్ లాల్, జనార్దన్, ఎస్సైలు, డీపీఓ సూపరిం టెండె ంట్ శంకర్‌లాల్, సిబంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



నవతెలంగాణ - క్రిష్టా

గోవా నుంచి తీసుకుస్తున్న మధ్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సరిహద్దులో ఉన్న క్రిష్టా చెక్పోస్ట్ వద్ద ఎక్సైజ్ పోలీసులు, డీటీఎఫ్ మహబూబ్‌నగర్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రెండు వీఆర్ఎల్ ట్రావెల్ బస్సులో తనిఖీ చేయగా 12 బాటిళ్ల మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. గోవా నుంచి మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న బస్సు డ్రైవర్లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో మల్లన్న గౌడ, సయ్యద్ పాషా, డీటీఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జీ నిర్మాణం పూర్తిచేయాలి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని జోకాన్ గట్టు గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జీ నిర్మాణం పూర్తి చేయాలని సీపీఎం జిల్లా నాయకులు వీవీనరసింహ కోరారు. గట్టు మండలం సల్కాపురం నుంచి జోకన్ గట్టు గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జీ నిర్మాణానికి గతంలో గుంతలు పిల్లర్స్ వేయుటకు తవ్వి సంవత్సరం అయినా ఇప్పటివరకు బ్రిడ్జీ నిర్మాణం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దారి మధ్యలో తవ్విన గుంతలతో రాకపోకల సందర్భంగా బైకులు స్లిప్పయి ఇప్పటివరకు కొందరూ తవ్విన గుంతలో పడి పలు వురు ప్రమాదాలకు గురై గాయాలైనట్లు తెలిపారు. మండల కేంద్రానికి రావా లంటే ప్రధాన రహదారి ఇదేనని తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే విపరీతమైన నీళ్లు వచ్చి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని ప్రయా ణి కులు పేర్కొంటున్నారు. గుంతలు తవ్వి సంవత్సరమైనప్పటికీ ఇప్పటి వర కు బ్రిడ్జీ నిర్మాణం చేయకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే బ్రిడ్జీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరేశం , నరసింహ , హనుమంతు , మల్లేష్, ఆటో నరసింహ , ఈరన్న, వీరేశ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక



ధరూర్ : మండలంలోని మార్లబీడు గ్రామానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బేల్లం మారేప్ప , చిన్న బోజ్జన్న , కురువ వెంకటేష్ కురువ రాముడు తిక్కన్న, నర్సింహులు, నాగరాజు , తిమ్మప్ప , రామకృష్ణ , తాయన్న తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్ధాంతరంగా .. నిలిచిన పనులు

- మన ఊరు - మనబడికి ఎంపికైన పుల్లూరు పాఠశాల
- రూ. పది లక్షల 38000 నిధులు మంజూరు
- పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలు కరువు
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- సమస్యలు పరిష్కరించాలని స్థానికుల వేడుకోలు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం






ఉండవల్లి : మండలంలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాల మన ఊరు- మనబడి కింద ఎంపికైంది. అట్టి పనులను 2021 - 22 సంవత్సరంలో ని ధులు మంజూరైన విద్యా కమిటీ చైర్మన్ నిర్లక్ష్యం కారణంగా పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. పాఠశాలలో 191 మంది విద్యార్థులు గాను 168 మంది విద్యార్థులు హాజరవుతుంటారు. పాఠశాలలో పూర్తిస్థాయిలో వసతులు కరువయ్యాయి. మూత్రశాలలు మరుగుదొడ్లు లేక బహిర్భూమికి వెళ్లే పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం పాఠశాలను మన ఊరు - మన బడి కింద ఎంపిక చేసి రూ. పది లక్షల 38000 నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. అట్టి పనులు నేటికీ పూర్తికాకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అందించాలనే ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది పుల్లూరులోని ప్రాథమిక పాఠశాలకు మరుగుదొడ్ల మూత్రశాలల కోసం నాలుగు లక్షల నిధులు మంజూరైన అధికారుల అలస త్వంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యా యులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేసిన కొన్ని ప్రభుత్వ పాఠశాలు ఆదేశాలు బేఖాతర్ చేశాయి. ఇప్పటికైనా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసి ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల ఆవరణలో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరి ంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రధానోపాధ్యాయుడి వివరణ..

పాఠశాలలో నిలిచిపోయిన పనులపై ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా.. ప్రభుత్వ పాఠశాలలోనూ మన ఊరు మనబడి పనులు నిధులు మంజూరైన పనులు మిగిలిపోయాయని తెలిపారు. పనులు చేపట్టేందుకు వచ్చిన సామాగ్రి అంత నిరుపయోగంగా ఉన్నదని ఎస్ఎంసీ చైర్మన్ తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ధనార్జనే ధ్యేయంగా మీసేవ కేంద్రాలు

- ధ్రువపత్రాలకు అధికంగా వసూళ్లు
- ఇబ్బందుల్లో దరఖాస్తుదారులు
- పట్టించుకోని అధికారులు



ఉండవల్లి : వేగంగా..సులభంగా జరిగే పనుల్లో ఇంటర్నెట్ సేవలు ముఖ్యం. ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మీ సేవ కేంద్రాల యజమానులు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నా..అడిగే నాధుడే కరువ య్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో కేంద్రాల యజమా నులు పూర్తిగా విఫలమయ్యారు. అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పట్టించుకో వడంలేదనే విమ ర్శలు లేకపోలేదు.కులం, ఆదాయం, కుటుంబ సభ్యుల నమోదు , ఆర్ ఓ ఆర్ పహాణీ తదితర వా టిని మీసేవల్లో పొందే అవకాశం ఉంది. ధ్రువీకరణ పత్రాల కోసం ఆన్లైన్ నమోద్ చేసి ఒక సర్టిఫికెట్ కు రూ.200 నుంచి 300 వరకు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అడిగితే ఇష్టమైతే చేయిం చుకోండి లేదంటే నెట్టు పని చేస్తలేదని, పనిలో జాపం చేస్తూ ఇబ్బం దులకు గురిచేస్తారని వాపో తున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో గత్యంతరం లేక అడిగిన కాడికి సొమ్ము ఇచ్చి పనులు చేయించుకునే పరిస్థితి దాపురించిందని దరఖాస్తుదారులు పేర్కొం టున్నారు. ఆధార్ కార్డు అప్డేట్ చేయడానికి వంద రూపాయలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని పలువురు అంటున్నారు. య జమా నులపై మండల స్థాయి అధికారులు పర్య వేక్షణ చేయకపోవడంతోనే మీసేవ యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు పేర్కొంటున్నారు. అధికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం కొనసా గిస్తున్నారనే విమర్శలు లేకపో లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మీసేవ కేంద్రా లపై దృష్టిసారించి తగు చర్యలు తీసుకో వాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

పట్టించుకునేవారు కరువయ్యారు..

మీ సేవ కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ వినియోధాలను ఇబ్బందులు గురి చేస్తున్నా పంట్టించుకునే వారు కరువయ్యారు. కులం, ఆదాయం సర్టిఫికేట్ కోసం రూ.350 రూపాయలు వసూలు చేశారు. ఇంత సొమ్ము ఎందుకు అని ప్రశ్నించగా ఎవరికన్నా చెప్పుకో పో అని దబాయించారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు ఫి ర్యాదు చేయగా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

- ఎం. దేవన్న , స్థానికుడు

మీ సేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి..

అధిక వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదు



మండలంలోని మీ సేవ కేంద్రాల్లో అధిక వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదు.ధ్రువీకరణ పత్రాల కోసం వెళితే.. అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టాను సారంగా కేంద్రాలను కొనసాగిస్తున్నరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మీ సేవ కేంద్రాలపై తగు చర్యలు తీసుకోవాలి.

- వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి.

రాష్ట్ర సరిహద్దుల్లో .. పోలీసుల తనిఖీ



- రెండు లక్షల విలువ జేసే మద్యాన్ని స్వాధీనం
- అలంపూర్ చౌరస్తా లోను పోలీసులు నిఘా

నవతెలంగాణ - ఉండవల్లి

44వ జాతీయ రహదారి మీద సరిహద్దు ప్రాంతంలో పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు. సోమవారం మద్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి తరలిస్తుండగా పోలీసులు ఆధ్వర్యంలో దాదాపు రెండు లక్షల విలువ జేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నిబంధనల మేరకు.. ఉన్నతా ధికా రుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నట ఎస్ఐ తెలిపారు. పు ల్లూరు పరిధిలోని టోల్గేట్ వద్ద రెవెన్యూ , పోలీస్ అధికారులు విధులు నిర్వహి స్తున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెళ్లే సరిహద్దు ప్రాంతంలో మద్యం, డబ్బు తదితరవాటిపై పోలీసులు వాహ నాలను తనిఖీ చేశారు. అలంపూర్ చౌరస్తా లోను పోలీసులు నిఘా ఉంచారు. ఎన్ని కలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానం.

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలో వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం సమితి నోటిఫికేషన్ విడుదల చేసిందని వట్టెం నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పి . భాస్కర్ కుమార్ తెలిపారు. 9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని,11వ తరగతి కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థి ఆధార్ కార్డు ఓటిపి ఆధారంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ వట్టెం, నాగర్ కర్నూల్ జిల్లాకు దరఖాస్తు చేసుకొను విద్యార్థినీ - విద్యార్థులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నివాస ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. పై తరగతులకు దరఖాస్తు చేసుకొనుటకు గాను 2023 - 24 విద్యా సంవత్సరం నందు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2009 మే 1 నుంచి 2011 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2007 జూన్ 1 నుండి 2009 జూలై 31 మధ్యన జన్మించిన వారై ఉండాలని, దరఖాస్తుకు చివరి గడువు ఈనెల 31 వరకు ఉంటుందని, పరీక్షా తేదీ 10,02.2024 న ఉంటుందన్నారు. దరఖాస్తు ఆన్లైన్లో చేసుకోవడానికి %http:// www. navodaya. gov.in% వెబ్సైట్ ను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

ఉచితంగా వేరుశనగ సీడ్ పంపిణీ



నవ తెలంగాణ - వంగూరు

రైతులకు ఉచితంగా 18 12 రకం వేరుశెనగ గల సీడ్ ను మంగళవారం వంగూరు మండల కేంద్రంలో రైతులకు ఉచితంగా పంపిణీ చేశామని వ్యవసాయ అధికారి తనుజ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం నుండి సరపర చేస్తున్న వేరుసెనుగా సీడును రైతులు ఉపయోగించుకొని అది కాదు దిగుమతి పొందాలని సూచించారు. రైతుల నుండి పట్టా పాస్ బుక్ ఆధార్ బ్యాంక్ అకౌంట్ జిరాక్సను తీసుకొని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ నాయక్ రైతు సమన్వయ అధ్యక్షులు హరినాథ్ ఎల్లా గౌడ్ జనార్ధన్ రాజా రంగారావు వేణుగోపాల్ రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

తెలుగుదేశం పార్టీని గెలిపిస్తేనే పేదలకు న్యాయం

- తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పగడాల శ్రీనివాసులు.



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బీదలకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పగడాల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దకారుపాముల, చంద్రకల్ గ్రామాలలో గడపగడపకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని గడపగడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిచిందని, మండలాల ఏర్పాటు, వాటర్ ట్యాంకులు, రవాణా కోసం రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పూర్తిచేయడం జరిగిందని ఆయన అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఆలోచించి తెలుగుదేశం పార్టీనీ గెలిపించుకొని రాష్ట్రాన్ని, నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైబూస్, టిడిపి నాయకులు కొనమోని సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



దళిత బందు పేరుతో మోసానికి పూనుకున్నారు

నవతెలంగాణ -వంగూరు

తొమ్మిది సంవత్సరాలలో రాని దళితబంద్ ఎలక్షన్ కోడ్ పడ్డ తర్వాత వస్తదా స్థానిక ఎమ్మెల్యే కు ఇన్ని రోజులు గుర్తుకు రాని దళితులు ఎలక్షన్స్ కోడ్ పడ్డ తర్వాత గుర్తుకు రావడం అంటే దళిత బంధు పేరుతో దళిత ప్రజల యొక్క ఓట్లు దండుకోవడానికి మోసానికి పూనుకున్నారని అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరు మండల్లోని పాలు గ్రామాల దళిత ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ కోడ్ పడ్డ తర్వాత ఫోన్లు చేసి మీకు దళితబంద్ ఇస్తా గృహలక్ష్మి అని మభ్య పెడుతున్నాడు. ప్రస్తుతం అలాంటివి ఏవి రావు మిత్రులారా ఎలక్షన్ కోడ్ పడ్డ తర్వాత ఒక్కరూపాయ బడ్జెట్ కూడా రిలీజ్ అవ్వదు మీరు బిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలకు మోసపోకండి ప్రజలారా అని అన్నారు. చదువుకున్న యువత ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సల్వాది సాయిబాబు వంగూరు మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గువ్వ శివశంకర్, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పున్నమాల రాజశేఖర్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.